రవాణాసమాచార్

RAVAANA SAMACHAR

A TELUGU TRANSPORT MONTHLY

సంపుటి 6
సంచిక 6
జూన్
1963

रवाणा समाचार

సాలుచందా ౩ రూపాయిలు

విడి 25 న.పై ప్రతి

ఫోను : 1259 గ్రామ్సు : పెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో - బాష్ సర్వీస్ ఏజంట్సు

గోపాలరెడ్డిరోడ్, **విజయవాడ-2.**

పెర్కిన్సు	మెడోస్	డేవిడ్ బ్రౌన్	లిష్టర్
బెంజి	ఫోర్డుసన్	బైలారన్	సిడ్లీ
లేలెండ్	ఫెర్గూసన్	పెట్టర్	నేషనల్

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగావున్న పాత నాజిల్సు రీ కండీషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవంకల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణక్రింద సకాలంలో చేయబడును

మైకో - బాష్ ఎలిమెంట్సు, నాజిల్సు, ఫిల్టర్సు మా వద్ద సరసమైన ధరలకు లభించును.

ది రోడ్ వర్దీ టైర్ వర్క్సు

ఫుల్ సర్కిల్ టైర్ రీ ట్రెడర్సు

విజయవాడ-2.

నాణ్యమైన రబ్బరుతో, నిపుణులైన పనివారిచే సకాలమున బాగుచేసి

గ్యారంటీ ఇవ్వగల సంస్థ.

ఒకసారి పనిచేయించిన మీకే తెలియగలదు.

సంపుటి 6
సంచిక 4
ఫోన్ నెం. 1087
రిజిష్టర్డ్ నెం. A-103

రక్షణాసమాచార్

ఎడిటర్. జిల్లేపల్లి భాస్కరరావు.

శ్రీ శోభకృత్ నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ దశమి శనివారం 1—6—63

ధరల నదుపులో
ఉంచేందుకు
సహాయపడండి.
* * *
దేశరక్షణకోసం
పొదుపుచేయండి.

జాతీయత సమైక్యత

ఏ దేశంలోనయినా అనేకపరిస్థితులప్రాబల్యం వుండనీ, వుండకపోనీ ప్రజలందరిలోనూ శాశ్వతంగా జాతీయత కలిగియుండటం అత్యావశ్యకం. జాతీయతఅంటే ఒక్క దేశంలో నివశించటమే గాదు, సిద్ధాంతరీత్యా శాస్త్రీయంగా నమ్మకం గల యావన్మంది ఒకేవొక ఆదర్శమార్గంలో పురోగమించాలి. అంతేగాక తమలోని లోపా లోపాలను, మంచిచెడ్డలను సంగ్రహంగా అరం చేసుకొని పరిష్కరించుకోవటానికి అందరూకలసి ఏకభావంతో సమైక్యతసాధించి పురోగమించ టానికే ప్రయత్నంజరగాలిగాని వ్యక్తిగత అభి ప్రాయభేదాలను పాటించి ఆరోపణావహేళనలు సాగించుకొంటే సమైక్యత దెబ్బతినటమేగాక జాతీయత కోలుపోవలసివస్తుంది.

ఏ దేశంలోనయినా నివసించేవారు ఎరూ యేతెగకుచెందినా, యేమతమునకు సంబంధిం చినా, కుల, వర్గ, సాంఘిక, సాంప్రదాయ, భాషా ప్రాంతీయ విభేదాలు పాటించి దేశవ్యా ప్తముగా సాగవలసిన జాతీయసమైక్యతను ఉల్ల ఘించరాదు. దేశీయ విచ్ఛిత్తునకు దారితీసే ధోరణి లోమెట్టికార్యమయిననుతలపెట్టరాదు. సమస్యా పరిష్కారాలకంటూ విద్రోహాకర శక్తు లపురి

కొలిపే హింసావేశాలను రెచ్చగొట్టరాదు. తెలిసీ తెలియని వాస్తవాన్ని నమ్మకకొల్లదీ వూహించి పుకారుల ప్రచారం సాగిస్తే ఆత్మవంచన చేసుకోవటమేగాకుండా జాతికి కల్పించినట్లవుతుంది.

కాబట్టి జాతీయత గలిగిన ప్రతిపౌరుడు సాధించే కృషిలో సమైక్యవిధానమే వుంటుంది. కాని విచ్ఛిన్నకరవిధానప్రదర్శన జరుగదు వ్యాఖ్యానకర్తలు, పరిశీలకులు, ప్రచారకులు ఇట్టి విషయములపై అనిశ్చిత ప్రజ్ఞాప్రసారం సాగించి పుకారులనుమాత్రం కల్పించటము దేశవిద్రోహకర చర్య కాగలదు.

ఈనాడు మనకు మనసరిహద్దునగల చైనాకు యుద్ధమే తటస్థపడిందనుకుందాం. యిందు కోసమే మనం అన్నిరంగాలలోనూ జాగ్రత్త వహించాలనుకోవడం పొరపాటు. ఇందులో మనకు కనిపించే సావకాశాలను వినియోగించి, వొకరినొకరు తేల్చి మాట్లాడటం దొరికిందే అవకాశమంటూ రెండవవారిని చెడగొట్టి మహార్భనీ తమమెడకు చుట్టుకుందామని పుకారుల ప్రావీణ్యతతో అతి తెలివి తేటలు ప్రదర్శించటం దేశవిద్రోహకర చర్య కాగలదు. విజ్ఞుడయినవాడు చేయగలిగింది చేయవలసింది తప్పుమార్గాన పడిపోయేవానిని శిక్షించటానికి ప్రయత్నించటంకంటె ఆ తప్పును వ్యాప్తి చెందనీయకుండా జాగ్రత్తలు తీసుకోవడమే. తప్పుచేసేవానికి కూడా అవకాశం సన్నగిల్లితే తనతప్పు దొరికిపోతుందనిగాని, ముఖాముఖి తానే తప్పుగా తయారవాల్సి వస్తుందనిగాని తనపద్ధతి మార్చుకొనే మానవనైజం పనిచేయకపోదు కొన్ని కొన్ని ప్రభుత్వ వ్యవస్థలలోను, మనుష్యులపోకడలోను వారిలోవాలో పాలవిషయ మట్లావుంచి ఇతరులపయి తప్పులు వెతికేపనికి పూనుకోవటం అతి సహజంగా కన్పిస్తుంది. ఈ అతివాదఅవకాశ ధోరణిలో సాగేవారంతరు పుకారులను ప్రారంభించి గోరంతవాస్తవాన్ని కొండంతగా తయారుచేసి దేశంలో అలజడిరెచ్చగొట్టి తమదౌష్ట్యానికి తగ్గతీని పెంచుకుంటున్న ఆసక్తిని తీర్చుకొనేందుకు పర్యవసానంగా కొన్నిజీవుల ప్రాణాలను బలిగొనేందుకు కూడా సంసిద్ధులుగా తయారవుతారు. ఈ సిద్ధాంతములో సమైక్యత లేకపోగా జాతీయతశూన్యమౌతుంది.

చైనాతో మనకీనాడున్నటువంటి విభేదము లేనప్పటికిమనంసమైక్యతావిధానాన్ని ప్రదర్శించి పురోభివృద్ధికి ముందడుగు వేయాలి.

సామాన్యపౌరుడుగా మనకుండేఅవకాశంలో క్రమశిక్షణ, పరస్పరసహాయము, సాధుచింతన, విశ్వాసము, దీక్ష, సంపూర్ణకార్యనిర్వాహణశక్తి మొదలయిన సంఘీయ సిద్ధాంతాచరణమెంతో అవుసరం.

ఈనాడు ప్రభుత్వ మీ విధానం గుర్తించి హోంగార్డుదళాలను ఉత్సాహపరచి సంఘటితపరచేందుకు ప్రయత్నిస్తున్నది. అధికార, అనధికార వర్గాలలో దేశములో అనాదినుండి సాగుతున్న విభేదాలను తొలగించి, విధినిర్వాహణలో పొరపాటు తొలగించి క్రమశిక్షణావిధానం

తో కార్యదీక్షకు ప్రేరేపించి జాతీయతను సమైక్యతద్వారా, సమైక్యతను సక్రమ పద్ధతిలో ఒకరినొకరు అర్థము చేసుకోవటంద్వారా, పెంపొందించటానికి ప్రయత్నావకాశాన్ని కలిగించింది.

అదే విధంగా ఒడుదుడుకులు కలిగినా ఆర్థిక పరిస్థితిని సమన్వయ పర్చుకునేందుకు అభివృద్ధిని కుంటుపడనీయకుండా పొదుపువుద్యమం సాగిస్తూ ఆర్థిక, వుత్పత్తిని సాధించేందుకు సమిష్టికృషి వల్ల, సాంఘిక సంక్షేమ సహకారాభివృద్ధి చూరగొనేందుకు కంకణం కట్టుకొని ప్రతివ్యక్తి ప్రయత్నించాలి.

రవాణారంగంలో ముఖ్యంగా పనివారు. పరిశ్రమదారులు ప్రభుత్వంవారు తమతమ అనువర్తనావిధానంలో జాతీయతను ప్రదర్శిస్తూ సమైక్యత సాధించాలి. ఆనాడే పురోభివృద్ధి కుంటుపడదు. యీమూడువ్యవస్థలలో ఏఒక్కటి స్వార్థానికి గురిఅయినా సమైక్యత భగ్నమై వ్యక్తిగతస్పర్థ యేర్పడుతుంది. తద్వారా విమర్శలు, విభిన్నప్రయోగాలుసాగి జాతీయతదెబ్బ తింటుంది.: యుద్ధము వస్తేనే అత్యవసరపరిస్థితి కలిగిందనుకోనవసరములేదు. సమవిధానం సాగేటప్పుడు అభివృద్ధికి ఆటంకాలు తొలగించి సిద్ధాంతాచరణ సాగించాలంటే మరచిపోరాని జాతీయతలో అందరంకలసి సమైక్యత సాధించి కష్టసుఖాలతోపాటు మంచిచెడ్డలు, లాభనష్టాలు చవిజూచి నిశ్చలము [illegible] పొందాలి. ఈ స్థితికూడా అత్యవసర [illegible] !

నియోగికమిటీ విషయ పరిశీలన :

ఏరాష్ట్రానికారాష్ట్రములో వుండే రవాణారద్దీని సరుకుల సరఫరాను రోడ్డురైలు- కాంపిటీషను గుండాను వాకేపనికి రెండురకముల రవాణాశక్తి వినియోగపడటానికి పోటీపడటంవలన పోటీతో రెండవశక్తిగాని రెండుశక్తులుగాని దెబ్బతినకుండా కొన్నికొన్ని వీలయిన సిద్ధాంతములను అనువర్తింపజేయటంవలన వున్న రవాణారద్దీని రోడ్డుట్రాన్స్‌పోర్టునకు, రైలుట్రాన్స్‌పోర్టునకు సర్ది పరిశ్రమ చెడకుండా, రవాణాకుంటుపడకుండా సాగించే సావకాశాలనుపరిశీలించి తెలియజేయుమంటూ కోరినప్పుడు దేశంలో ఆంధ్రప్రదేశ్, బీహార్, మద్రాస్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాధికారులు అట్టివిధమైన విధానంవీలు కలుగనిదని అవుసరంకాదని తెలియపరిచారు.

కాని గుజరాత్, కేరళ, మైసూర్, పంజాబ్ రాజస్థాన్, పశ్చిమబెంగాల్, రాష్ట్రాలప్రభుత్వాల చేరవేయవలసిన సరుకునుబట్టి, దూరాన్నిబట్టి, సరుకుమొత్తాన్నిబట్టి, బరువునుబట్టి రోడ్డు, రైలు రవాణాలలో పోటీ నివారిస్తూ కొన్నివిధములైన పద్ధతులపయి సక్రమ రవాణావిధానాన్ని యేర్పరుపవచ్చునని తెలియచేశారు.

నష్టంకలిగించే రైలు సర్వీసులు :

పెట్టుబడికి, సర్వీసు నడపటానికి తగినంతగా రాబడి చూపెట్టని బ్రాంచ్ లైనులపై సర్వీసులు కొనసాగించే విషయంలో ఆంధ్రప్రదేశ్ బీహార్, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర

కుసంబంధించిన పై అన్నిరకాల స్పేర్ పార్ట్సు పైన టాక్సులు, ఎక్సయిజు డ్యూటీలు, యింపోర్టు డ్యూటీలు విపరీతంగా పెంచియున్నారు. ఈస్థితి లో ఆంధ్రప్రదేశ్ లో చిన్న వ్యాపారులుగా వున్న లారీఆపరేటర్సుపై మరింతభారంమోపటం చాలా అన్యాయం. అందువల్ల నూతనంగా తల పెట్టిన సేల్సుటాక్సు7న.పై: నుండి10 న.పై పెంపు దలను విరమించుకోవాలని సెలక్టు కమిటీవారు ప్రభుత్వ ప్రతిపాదనను నిరాకరించాలని ప్రార్థన.

2. బిల్లు నెంబరు 3/63 మోటారు స్పిరిట్ టాక్సేషను అమెండెమెంటు బిల్లు.

ఈ 1963 బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వంవారు డీసిల్ ఆయిల్ మీద లీటరుకు 18 నయాపైసలు డ్యూటీ పెంచియున్నారు. లారీలన్నియు డీజిల్ యింజనులతోనే నడుస్తున్నవి. లారీ1కి సగటున రోజుకు 60 లీటర్లు ఆయిలు వాడుచున్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన 18 న పై డ్యూటీ పెంపుదలతో గతంకన్న రు 2500/- లారీ ఆప రేటరు సంవత్సరం 1 కి అదనంగా భరించవలసి వస్తుంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు డీజిల్ ఆయిల్‌పై సేల్సుటాక్సు 5 న.పై నుండి 7 న.పై పెంచడం అనగా సంవత్సరానికి మరొక రు. 400/- అదనపు భారమగును.ఆంధ్రప్రదేశ్ లో ట్రాన్సుపోర్టు నిర్వాహణకు గల పైన పేర్కొన్న యిబ్బందులరీత్యా చిన్న ఆపరేట ర్సుగా వున్న వ్యాపారులు పూర్తిగా నలిగిపోవు టయేగాక, ట్రాన్సుపోర్టు వ్యాపారమునుండి అనేక మంది ఆపరేటర్సు వైదొలగే పరిస్థితి యిప్పటికే ఏర్పడి, యీ పెంపుదలవల్ల చిన్న వ్యాపారులు పరిశ్రమ వదలిపెట్టవలసి వస్తుంది. తద్వారా సరకుల రవాణాకు ప్రజల ప్రయోజ నాలకు తీరని నష్టం జరుగును.గాన పెంపుదలను విరమించాల్సిందిగా ప్రార్థిస్తున్నాం.

ఇట్లు,

విజయవాడ
12-5-63

పి. కేశవరావు,
కార్యదర్శి.
కృష్ణాజిల్లా లారీఓనర్సు అసోసియేషన్

—♦—

రవాణాసమాచార్

ఆంధ్రప్రదేశ్ నందు తెలుగులో ప్రచురింప బడు ఒకే ఒక రవాణా సమస్యలకు సంబంధిం చిన మాసపత్రిక.

సంవత్సర చందా	రు 3-00
విడిప్రతి-	న.పై. 25

ఆంధ్రప్రదేశ్ యందన్ని
"హిగిన్ బాథమ్స్"

రైల్వేబుక్‌స్టాల్సులోను,లోకల్ బుక్‌స్టాల్సు లోను దొరకును.

ఏజంట్లులేని ప్రదేశములందు ఏజంట్లు కావలెను.

'రవాణా సమాచార్' విజయవాడ_2.

రోడ్డు రవాణా సర్వీసులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు

రచన : యం. రామబ్రహ్మం, ఆంధ్రప్రదేశ్ మోటారు యూనియనుల కార్యదర్శి.

గత సంవత్సరంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వములూ మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులమీద పన్నులు హెచ్చించి అధికతమముగ భారమును పెంచినవి. మద్రాసురాష్ట్రప్రభుత్వము లారీల మీద పన్నులు అధికముచేయుటవలన రాష్ట్ర వ్యాప్తముగ లారీలు సమ్మెచేసినవి. వ్యాపారము అంతయు స్తంభించిపోయే సమయమువచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రి, తదితర మంత్రులూ, సంప్రదించుకొని లారీల యజమానులతో ఒక రాజీఒడంబడికకువచ్చి ప్రభుత్వము విధించిన పన్నులు కొంతవరకు తగ్గించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వముకూడా లారీలమీద పన్నులు విపరీతంగా పెంచింది. లారీల యజమానులు ప్రభుత్వానికి తమ కష్టములను విన్నవించుకొనిరి. లాభము లేకపోయింది. మధ్యప్రదేశ్ లోనున్న అన్ని లారీలు సమ్మెకు పూనుకొన్నవి. యిరువది రోజులకు పైగా సమ్మెసాగింది. ప్రభుత్వము నిస్తబ్దత వహించింది. వారికి సానుభూతిగ ఇతర రాష్ట్రాలలోకూడ సమ్మె ప్రారంభం అయినది. దేశమంతటా అంటుకొంటుందేమోనన్న భయముతో ఆ రాష్ట్రప్రభుత్వము లారీల యజమానుల సంఘమును అహ్వానించి, రాజీ ఏర్పాటు చేసికొన్నది. ఈ విధముగానే బొంబాయిలో కూడా రాష్ట్రప్రభుత్వము అధికపన్నులు వేసినప్పుడు లారీలవారు సమ్మెచేయడం, రాష్ట్రప్రభుత్వము రాజీకి రావటం జరిగింది. ఈ విధముగానే అన్ని రాష్ట్రప్రభుత్వములు పన్నులను అధికముగ మోటారుట్రాన్సుపోర్టు సర్వీసులమీద గత రెండు సంవత్సములనుంచి పెంచిన.

భారతదేశములోని అన్ని రాష్ట్రములలో కంటె మన ఆంధ్రరాష్ట్రములో యీ మోటారుట్రాన్సుపోర్టు సర్వీసుల పరిశ్రమమీద పన్నులభారము అధికతమము.

రాయలసీమ జిల్లాలలో కరువు వచ్చింది కాబట్టి, సొమ్ము యెక్కువ కావాలి కాబట్టి, తాత్కాలికముగా కొద్దిగ హెచ్చుపన్నులు సోదర వాత్సల్య భావముతో ట్రాన్సుపోర్టు ఆపరేటరులు భరించాలి, అంటూవున్న పన్నులను హెచ్చుచేయటం, ఆ కరవు పోయినతరువాత కూడా, యీ పన్నులు హెచ్చింపుశాశ్వతంగా వుండటం పరిపాటి అయిపోయింది. ప్రయాణీకుల టిక్కెట్టుమీద సర్ ఛార్జికూడా యీ విధముగ వచ్చి శాశ్వతమయిపోయి దేశమంతట వ్యాపించింది.

వ్యవసాయం మీద నేమి, వ్యాపారముమీద నేమి, పరిశ్రమల మీద నేమి అధిక పన్నులు వేయుటతో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము ఆదర్శంగా ప్రధానస్థానాన్ని అలంకరిస్తుంది. యితర రాష్ట్రాలు నెమ్మదినెమ్మదిగ ఆంధ్రను అనుసరిస్తుంటాయి. అది సహజము

కేంద్రం పన్నులు

భారతదేశములో వుత్పత్తి అయ్యే పెట్రోలు డీజిల్ వగయిరా నూనెలు మనకు బొత్తిగా చాలవు. ప్రతి సంవత్సరము యితర దేశాల ఈ నూనెలు దిగుమతి చేసుకొంటాము. ఈనూనెలమీద దిగుమతి సుంకములు విధిస్తారు.

ఈ సంవత్సరపు బడ్జెట్టులో యీ నూనెల మీద 10 శాతము దిగుమతిపన్నును పెంచినారు. దీనివలన లారీల అపరేషను ఖర్చులు పెరుగుతవి.

మనదేశములో వుత్పత్తి అయ్యే రబ్బరు మన దేశ అవసరములకు బొత్తిగా చాలదు. యీ రబ్బరుతోనే అనేక యితర వస్తువులుకూడా యితర పరిశ్రమలచే వుత్పత్తి చేయబడుటవలన దేశములోని మోటారుబండ్ల టయిరులకు కావలసిన రబ్బరుకు దిగుమతులమీదనే ఆధారపడాలి. యీ ముడిరబ్బరుమీదకూడా 10 శాతము దిగుమతిపన్నులు యెక్కువచేసినారు దీనివలన టైర్లు, ట్యూబులు, ఫ్యానుబెల్టులు, యింకనూ యితర రబ్బరుతో చేయబడే వస్తువుల ధరలు పెరుగును. యితర దేశాలనుండి దిగుమతి చేసుకొనే స్పేరుపార్టుల మీద కూడా 10 శాతం దిగుమతిపన్నులు పెంచినారు. లారీలు, బస్‌లలోని ఇంజనులు వగైరా పరికరాలు మన దేశములో తయారు అగుచున్న స్టీలు ఉత్పత్తి మనదేశములో లేకపోవుటవలన విదేశాలనుంచీ స్టీలుతో చేయబడే పార్టును కొంతవరకు తప్పక తెప్పించుకోవాలి అవి ఇక్కడ వుత్పత్తికావు. ఆ వస్తువులమీదకూడా 10 శాతము దిగుమతి సుంకములు పెంచినారు.

ఇవిగాక దిగుమతి వస్తువులు అన్నింటిమీదనూ 10 శాతము అధికముగ సర్‌ఛార్జి సుంకము తగిలించటం వలన, లారీలు బస్సులు, కార్ల సామాన్లు ఖరీదు ఎక్కువగా పెరుగును

ఈ బడ్జెటులో దిగుమతి పన్నుల హెచ్చింపుతోముగ, ఎక్సయిజు పన్నులుకూడా అధికముగ పెంచబడిన (1) మోటారు స్పిరుటుమీద కిలోలీటరు 1 కి రు 325.10. నుంచి రు 410.00 లుకు పెంచబడింది. లీటరు 1 కి రు 8-05 న.పై. పన్ను హెచ్చింపు అయినది. దీనివలన కిలో మీటరుకు ట్రాన్సుపోర్టు కన్వేయన్సుకు ఒక్కనయా పైస ఎక్కువ ఖర్చు అవుతుంది.

2. రిఫైన్డు డీసెలు నూనెమీద కిలోలీటరుకు 85 రూపాయలు అధికముగ పన్ను వేయబడినది.

ముడి రబ్బరుమీద ఎక్సైజు సుంకమును 10 శాతమునుండి 20 శాతమునకు పెంచబడినది. దీనివలన టైర్లు, ట్యూబులు ఖరీదులు ఎక్కువగా పెరుగును.

(డీసెలు)ఆయిలు మీదకూడా యీ ఎక్సైజు సుంకము మెట్రిక్ టన్ను 1 కి 117.70 నుంచి రు 195 లకు పెంచబడినది.

ఇదిగాక, బస్సులు,లారీల బాడీ నిర్మాణము లకు కావలసివచ్చే, స్టీలుబార్సు,టిన్ను, బార్సు, అల్యూమినియములమీద మెట్రిక్ టన్ను 1కి ముప్పది రూపాయల డ్యూటీ విధించబడినది. దీనివలన బస్సులబాడీనిర్మాణముల ధర పెరుగును.

రంగులు, వార్నీషులు, రబ్బరు వస్తువులు మోటారుబండ్ల పైర్లమీద నూటికి యిరవై (20శాతము) సర్ ఛార్ జీలు విధింపబడినవి.

రాగి లోహముతో మోటారుబండ్లలోని అనేక పరికరములు నిర్మించబడును. ముఖ్య ముగ ఎలక్ట్రిక్ సామానులు వగయిరాలు రాగి మీద మెట్రిక్ టన్ను 1 కి రు 200 లు డ్యూటీ విధించటం వలన యీ పరికరముల ఖరీదులు మెక్కువగ పెరుగును.

ఎలక్ట్రిక్ స్టోరేజి బ్యాటరీలమీద 10 శాతం సర్ ఛార్జి విధించుటవలన బ్యాటరీల ఖరీదు పెరుగును.

అధిక పన్నుల ఫలితములు

మోటారుబండ్ల ఖరీదు పెరుగును. క్రొత్త బండ్లు కొనుగోలుకు ప్రోత్సాహము వుండదు. సామాన్యమయిన మోటారుఆపరేటర్లుచౌరవగా బండ్లుకొనజాలరు. పెద్ద కంపెనీలవారు, ప్రభుత్వపు డిపార్టుమెంటుసర్వీసులవారు, కార్పొరేషనులవారుమాత్రమే చాలినంత క్రొత్తబస్సులను [illegible] [illegible].

బస్సులు మైలేజి ఆపరేషను ఖర్చులు విపరీతముగా పెరుగును. మైలు 1కి ఆపరేషనుకాస్టు బస్సుకు 160 న. పై. వరకు పెరుగవచ్చు.

ఒకటి రెండు లారీలు త్రిప్పుకొనే యజమానులు రావచ్చును. కనీసము ఐదు ఆరు లారీలు వుండేయజమానులుయీ పన్నులుభరించి, కొద్ది లాభములు పొందగలుగుదురు.

మోటారుబండ్ల ఆపరేషనుఖర్చులు ఎక్కువ పెరిగిపోవుట వలననూ, రాష్ట్ర ప్రభుత్వమువారు పర్మిట్లు ఎక్కువగనూ, కొన్నితావులలో మరీ ఎక్కువగనూ, యిస్తూ వుండుట వలన, యీ పరిశ్రమలో నష్టములు వాటిల్లి, ట్రాన్సుపోర్టు మాంద్యము ఏర్పడవచ్చును.

భవిష్యత్తులో ట్రాన్సుపోర్టు సర్వీసులలో స్తబ్ధత్వమువచ్చి, అత్యవసర పరిస్థితులు ఏర్పడి నప్పుడు, ట్రాన్సుపోర్టు సర్వీసుల [illegible] విపత్కర పరిస్థితులు ఏర్పడవచ్చును

కేంద్ర ప్రభుత్వమువారూ, రాష్ట్రప్రభుత్వమువారూ అన్యోన్య సంప్రదింపులు లేక, ఎవరికివారు తమతమ [illegible] అభివృద్ధులకు పన్నులు హెచ్చింపువలన యీ విపత్కర పరిస్థితులు దేశములో యేర్పడినవి.

దేశములో ట్రాన్సుపోర్టు సర్వీసులు ఎంత పన్నులు భరించగలవు? విచారించుటకు ఒక కేంద్ర కమిటీని కేంద్ర ప్రభుత్వము ఏర్పరచి, ఆ కమిటీ సూచనల ప్రకారము ఒకేటాక్సును మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులమీద కేంద్ర ప్రభుత్వమే వసూలుచేసి అందులో ఒక పాలును

బండ్లనుబట్టి, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు పంచిపెట్టటం, ఈ పద్ధతి సమంజసముగ కన్పడుతుంది.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమువారు 1962 సం॥లో మోటారు వెహికిల్సు టాక్సు చట్టమును గత శాసనసభ సమావేశములో ప్యాసు చేసినారు. ఇది 1-4-63 నుంచి అమలులోకి వస్తుంది. ఈ టాక్సు చట్టమువలన పన్నులు (ట్రాన్సుపోర్టు సర్వీసులమీద) పెరిగినవి.

కేంద్ర ప్రభుత్వమువారు విధించిన పన్నుల హెచ్చింపు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమువారు ఆ పన్నుల చట్టమును సవరించి, కొంతవరకయినను ఆ పన్నులవలన కలిగే భారమును మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులకు తగ్గించవలెను.

ఈ రాష్ట్రములో మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులు పరిశ్రమ అభివృద్ధి పొందవలయును అంటే రాష్ట్రప్రభుత్వమువారు యీ విషయమై త్వరలో ఆలోచించి కొంతవరకయినను పన్నుల భారము తగ్గించి రాష్ట్రములోని పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలయును. లేనిచో పన్నులభారమువలన ప్రజానీకముకూడా యెక్కువ కష్టములకు లోనుకావలసి వస్తుంది. సరకుల రవాణా చార్జీలుకూడా కొద్దిగా పెరుగవచ్చును.

భంగ్రా డాన్సు దృశ్యం

★

జాతీయ క్రమ శిక్షణా శిబిరము.

బండ్లనుపట్టి, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు పంచిపెట్టటం, ఈ పద్ధతి సమంజసముగ కన్పడు తుంది.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమువారు 1963 సం॥లో మోటారు వెహికిల్సు టాక్సు చట్టమును గత శాసనసభ సమావేశములో ప్యాసు చేసినారు. ఇది 1-4-63 నుంచి అమలులోకి వస్తుంది. ఈ టాక్సు చట్టమువలన పన్నులు (ట్రాన్సుపోర్టు సర్వీసులమీద) పెరిగినవి.

కేంద్ర ప్రభుత్వమువారు విధించిన పన్నుల హెచ్చింపు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమువారు ఆ పన్నుల చట్టమును సవరించి, కొంతవరకయినను ఆ పన్నులవలన కలిగే భారమును మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులకు తగ్గించవలెను.

ఈ రాష్ట్రములో మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులు పరిశ్రమ అభివృద్ధి పొందవలయును అంటే రాష్ట్రప్రభుత్వమువారు యీ విషయమై త్వరలో ఆలోచించి కొంతవరకయినను పన్నుల భారము తగ్గించి రాష్ట్రములోని పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలయును. లేనిచో పన్నులభారమువలన ప్రజానీకముకూడా యెక్కువ కష్టములకు లోనుకావలసి వస్తుంది. సరకుల రవాణా చార్జీలుకూడా కొద్దిగా పెరుగవచ్చును.

భంగ్రా డాన్సు దృశ్యం

జాతీయ క్రీడ
శిక్షణా శిబిరము.

బండ్లసు పట్టి, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు పంచిపెట్టటం, ఈ పద్ధతి సమంజసముగ కనబడు తుంది.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమువారు 1962 సం॥ లో మోటారు వెహికిల్సు టాక్సు చట్టమును గత శాసనసభ సమావేశములో ప్యాసు చేసి నారు. ఇది 1-4-63 నుంచి అమలులోకి వస్తుంది. ఈ టాక్సు చట్టమువలన పన్నులు (ట్రాన్సుపోర్టు సర్వీసులమీద) పెరిగినవి.

కేంద్ర ప్రభుత్వమువారు విధించిన పన్నుల హెచ్చింపు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమువారు ఆ పన్నుల చట్టమును సవరించి, కొంతవరకయినను ఆ పన్నులవలన కలిగే భారమును మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులకు తగ్గించవలెను.

ఈ రాష్ట్రములో మోటారు ట్రాన్సుపోర్టు సర్వీసులు పరిశ్రమ అభివృద్ధి పొందవలయును అంటే రాష్ట్రప్రభుత్వమువారు యీ విషయమై త్వరలో ఆలోచించి కొంతవరకయినను పన్నుల భారము తగ్గించి రాష్ట్రములోని పరిశ్రమల అభి వృద్ధికి తోడ్పడవలయును. లేనిచో పన్నులభార మువలన ప్రజానీకముకూడా యెక్కువ కష్టము లకు లోనుకావలసి వస్తుంది. సరకుల రవాణా చార్జీలుకూడా కొద్దిగా పెరుగవచ్చును.

భంగ్రా డాన్సు దృశ్యం

జాతీయ క్రిమ శిక్షణా శిబిరము.

ప్రజాస్వామ్యము - జాతీయకరణము

" జవహర్‌లాల్ నెహ్రూ "

అతిసామాన్యంగా ప్రయివేటు పరిశ్రమలను జాతీయకరణ జరుపాలనే విషయం చర్చకు వస్తుంది. మొత్తముమీద జాతీయకరణ పూర్తిగా అమలుజరుపగలగటం మంచి ఫలితాన్ని యిస్తుంది. అయితే దీనివలన మనకు సమకూడే విశేషమేమిటంటే ఆయాపరిశ్రమలపై పూర్తి స్వాధికారం పొందటమే. కాబట్టి ఏ పరిశ్రమమీదనైనా మనకు అన్నివిధముల పూర్తిఅధికారం కలిగివున్నప్పుడు దానిని మనవిధానాలకు, పరిపాలనా సౌలభ్యానికి, ప్రజాక్షేమవినియోగానికి, అనుగుణంగా నడుపుకోనవచ్చు. కాబట్టి మనము సాధ్యమైనంతవరకు మననిల్వలను వ్యర్థపుచ్చరాదు. రాష్ట్రప్రభుత్వాలు కోరేది ప్రయివేటు పరిశ్రమలపై తమపూర్తి అధికారము మాత్రమే. ఈనాటి మన పరిస్థితులమధ్యగాని మనకు వూహించటానికి అవకాశమున్న భవిష్యత్తులోగాని పరిశ్రమల జాతీయకరణ పూర్తివిధానమే తప్పటడుగుకాగలదు. జాతీయకరణ అనే పదానికి అనేకమంది వారి భావనావిధానంలో బహుళార్థాలను ఆపాదించుకోవటంవలన ప్రజాస్వామ్యస్థాపనకు, సాధనకిది కీలకమనే భావించటం గమనింపవచ్చు. ఇది మంచిభావనకాదనే చెప్పాలి. ప్రజాస్వామ్యతను - జాతీయకరణవిధానమును కలిపిమాత్రం ఆలోచింపవలదు. అట్లా కలిపి ప్రవర్తించటంవలన తటస్థపడే బాధలు కమ్యూనిష్టు దేశాలలో మనం గమనిస్తూనే వున్నాము. ఈ విధానమందు వారికి స్థిరమైన అభిప్రాయంలేదు. ఒకవేళ స్థిరమైన మార్గంలో సాగిద్దామనుకున్నా ఉచితత్వాన్ని గురించిగాని, సాధ్యమనిగాని, పరిహారపు చెల్లింపుతో ప్రయివేటు పరిశ్రమలను వశపరచుకొందామనిగాని ప్రయత్నాలు సాగించరు. ఒకవేళ ప్రయత్నం సాగితే అది సాఫీమార్గాన పడక తికమకలు కలిగిస్తూవుంటుంది. ఇదంతా జరిగిందని నేనెవరిని విమర్శించటంలేదు. కాని యిట్టి సాధకబాధకాలు పారిశ్రామిక విప్లవకాలంలో తల యెత్తటం సహజం. పారిశ్రామిక విప్లవం వలన దేశంయొక్క వ్యవసాయము దెబ్బతినవచ్చు. దేశం ఆర్థికంగా ఆనాడు దెబ్బతినవచ్చు. ప్రజాస్వామ్యవ్యవస్థానుభూతి పరిశ్రమల అభివృద్ధివలన ముఖ్యంగా చూడగలము. పూర్వం మనలో ఒకానొక వ్యవస్థలో సమానత్వం అనే సిద్ధాంతభావన సాగేది. ఇది సరియైన సమత్వం కాకపోయినా ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అనుసరించు కొనేందుకు పనికివచ్చే ప్రాతిపదిక. ఏ రకమైన వ్యాఖ్యానంతో ప్రతిపాదించినా పరిహారపు చెల్లింపు లేకుండా సాగింపదలచే జాతీయకరణ ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని నేను ఒప్పుకొనకతప్పదు. సంఘసాంప్రదాయాలకు బద్ధుడనై నేను యివ్వదలచుకొన్న తీర్మా

నమేయిది. ఇది సమైక్యతా సూత్రానికి సన్నిహితంగా వుండగలదు. మరి మీరు దీన్ని ఎట్లా భావించగలరో ఆ విధంగా చేయవచ్చు. దానికి చాలా పద్ధతులున్నాయి. మామూలు పన్నులు గాక మనం పెట్టుబడిపై పన్నులు వసూలుచేసి భాగ్యవంతులమనేవారి స్థితిని సమస్థాయికి రాబట్టవచ్చు. ఈ విధానం న్యాయసమ్మతమా కాదా అనేదిమరొక ప్రశ్న. మహారచయిత బెర్నాడ్ షా వ్రాసిన పుస్తకాలలో "క్యాపిటల్ లెవీ" ని గురించి చాల అభిరుచిని కలిగించేవిన్యాసంవుంది. అందుచేత అతను పూర్తి ప్రజాస్వామ్యవాదియో లేక అంతకంటె కమ్యూనిస్టో అని అనుకోక తప్పదు.



చైనావారి దురాక్రమణను ఎదురుకొంటూ మంచుకొండల్లో పోరాటం సాగిస్తున్న భారత సైనికులు

హిందూదేశంలో ప్రజాస్వామ్యవాదంపై సమత్వం సాధించాలంటే మీరు తప్పకుండా పాటించవచ్చు. కాని అతిబీదవాని స్థాయిని మాత్రం దృష్టిలో పెట్టుకొని సాగించండి. లేక పోతే సిద్ధాంతమే మిగిలిపోతుంది. కానినాదృష్టి మాత్రం అదికాదు. యీ సమత్వం పై స్థాయి లో సృష్టించాలని. దీనిని సంభవింపచేయటానికి మనవుత్పత్తులు పెరగాలి. భూసారంనుండి పరిశ్రమలనుండి యీ పెంపు సాగితీరాలి.ముఖ్యంగా పారిశ్రామికంగా దేశం అభివృద్ధిచూరగొంటే గాని మనం సౌభాగ్యాన్నిపొంది పంచుకోలేము. అత్యధిక లాభాలు కూడగట్టేవారిని మీరు నిరోధించవచ్చుగాని దేశంలో దారిద్ర్యంతో సమైక్యత రూపొందింపరాదు. కాబట్టి వున్నవ్యవస్థలో పరిశ్రమలకు దోహదంగా ప్రభుత్వం ధన సహాయంచేస్తూ పూర్తి అధికారాలు ప్రభుత్వ పరం చేసుకోవటంలోను ప్రయివేటు పరిశ్రమదారులను భాగస్వాములుగ నుండనీయటంలోను తప్పులేదు.

రాష్ట్రప్రభుత్వాలకు నా సలహా ఏమిటంటే జాతీయకరణ జరిపేటప్పుడు న్యాయసమ్మతమైన పరిహారం చెల్లింపవలసిందే. దీన్ని నిరోధించి తప్పించుకోవటంవలన ప్రభుత్వానికి పదిలక్షలు మిగిలినవనుకొన్నా తద్వారా దెబ్బతిన్న ప్రజానీకానికి సౌకర్యసాధనకు తిర్గి ప్రభుత్వమే పది కోట్లు ఖర్చుచేయవలసి రావటంలో లాభమేముంది? ఈ నాడు మనకున్న పెట్టుబడి అంతా అప్పులు పొందటం మూలముననే. నేను బ్యాంకులవల్ల యివ్వబడే అప్పులను గూర్చిగాక యితరంగా కలిగే వాటినిగూర్చి చర్చించాను. ఈ నాటి ఆర్థిక స్థితిలోని మార్పు అందరికి తెలిసినదే. పొదుపు చేయవలసినా లేకున్నా మనము అభివృద్ధి చూరగొనదలచిన వ్యవస్థపై పది లక్షలు పొదుపుచేసినా తద్వారా సాగే అభివృద్ధిలో కొంతకలిగేవిధానమైతే అది మంచిది కాదనే చెప్పాలి పార్టీల పురోభివృద్ధికి యితరులు చెప్పేమాటలకు మోసపోక మన పరిస్థితుల మధ్య మనకుగల అవకాశాల దృష్ట్యా పురోభివృద్ధి సాధనకు కావలసిన విధానమే ప్రజాస్వామ్యలక్షణమని జాతీయకరణ విధానమని గుర్తెరగటం మంచిది.

ఈ మార్కు్సిద్ధాంతాన్నే నేను మెచ్చుకుంటాను. కారణమేమంటే మార్కు్సిద్ధాంత రచనలు చదివి నేను యితరంగాకంటే ఎక్కువ విషయాలు గ్రహించాను. అంతేకాక అనుభవములో మార్కు్సవిఫలీకరించని యెన్నో విషయాలు గమనింపగలిగాను. ఈ అనుభూతిని మాటలలో చెప్పటానికి వీలుకాదు. కానిమనం యీనాడు ప్రపంచంపొందే రకరకాల వుత్పత్తి విధానాలవలన సాంకేతిక శిక్షణావకాశాల వలన లభ్యమయిన నూతన దృక్పథంతో సిద్ధాంతముపై సమైక్యతాభావమునకు కృషి సాగించి ప్రజాస్వామ్యంరూపొందిన సంఘసృష్టికి పూనుకోనవలసిందేకాని మరోవిధంగా కాదు. అభివృద్ధి పథకాలవలన దేశములలో అమరిన అవకాశాలను, ధన ధాన్యాదులను అందరికి సమానంగా పంపిణీ జరిగే విధానము ఆలోచించాలి. యీ నాడు మన ముందడుగులో మన లక్ష్యమేమిటో మనకుఅర్థమైతే ఆ లక్ష్యాన్ని చేరేందుకు చేసే కృషికి అడ్డుగానిలచే విషమ పరీక్షావిషయాలు బహు స్వల్పముగా గుర్తించి, ఎదిరించి మటుమాయంచేయవచ్చును. కాని గోరంతలు కొండంతలుగా చేస్తూ ఆర్భాటాన్ని ప్రదర్శించితే యథార్థాన్ని విడిచి మనం వ్యతిరేక శక్తుల

ప్రాబల్యానికి దోహదం కలిపిస్తున్నామన్న మాట. దీన్నే గుర్తించాలి.

నా అభిప్రాయానుసారముగా మన దోహదమువలనగాని, దాని కృషిచేతగాని అభివృద్ధితో పెరుగుతున్న ప్రయివేటు పరిశ్రమలను పెరగనిస్తూ ఒక్కసారి జాతీయకరణ పేరుతో సంయచించివేయుటంలో అర్థం లేదు. వీలుంటే ప్రయివేటు పరిశ్రమలనేవే మనం ప్రోత్సహించరాదు. ఆస్థితిలేక ప్రయివేటురంగం పూర్తిగా పెరుగుదల పొందేటప్పుడు దానిని గుత్తగొని నష్టపరచటం కంటే మన పాలనాసిద్ధాంతం మార్చుకోవటం మంచిది. దీనినిబట్టి నేను ప్రయివేట్ పరిశ్రమదారుల తరఫున మాట్లాడుతున్నానని భావించకండి. పబ్లిక్ రంగంలో యేపరిశ్రమయైనా అన్ని విధాలా ప్రయివేటురంగంలో దానికంటే అభివృద్ధి సాధింపగలదు. దానియందు నాకు పూర్తి విశ్వాసంవుంది. తద్వారా దేశం యొక్క ఆర్థికస్థితి యీనాడు కాకపోయినా మరొకనాడు తప్పక అభివృద్ధి పొందగలదు. యిక మిగిలిన కృషిఅంతా పబ్లికురంగాలు సాగిరానపుడు అవకాశాలను లోటుపడనీయకుండా కల్పించే పూర్తి సహకారమే అని చెప్పగలను. యీనాడు మనకున్న పరిస్థితులమధ్య ప్రయివేటు పరిశ్రమదారులకును కూడ తప్పనిసరి. వారిని మార్చి పరిశ్రమలను పబ్లికురంగాలలో మెరుగుపరిచేందుకు తగిన సావకాశాలు కన్పించటంలేదు. ఈనాడొక్కసా మనం ప్రయివేటు పరిశ్రమలను తీసివేస్తే పెద్దనష్టం కలుగక మానదు. మనం ప్రయివేటుపరిశ్రమలన్నిటిపైనా ఎపుడు యాజమాన్యం వహింపగలుగుతామో చెప్పలేము. చాలాకాలం పట్టవచ్చు. మనకీనాడున్న ప్రయివేటు పరిశ్రమలను కుంటుపడచేయుటం మంచిదికాదు. రెంటికీచెడిన రేవడి చందమౌతుంది. నా వుద్దేశ మేమిటంటే పబ్లికురంగం కూడా సర్వతోముఖంగా పనిచేసి అభివృద్ధిని గడించాలంటే ప్రయివేటురంగం వుండటమే మంచిది. పోటీపరిశ్రమలో పబ్లికురంగం బాగా పనిచేయగలదు. ఈ పోటీవ్యవస్థలో ప్రయివేటు రంగంకూడా గవర్నమెంటుబాడీలాగా వ్యవహరించటానికి సమ్మతిచూపటంతో రెండువ్యవస్థలు ఏకీకరణచెందటానికి అవుసరంవుంది. కాని మనమట్టిదానిని కోరము. కోరకపోయిననూ ఆద్యంత పరిస్థితుల సామైక్యత అట్టిసాంప్రదాయాన్ని సృష్టించి తీరుతుంది.

సిద్ధాంతాలకు ఆచరణలకు ఏమంత పొత్తు కలుగదు. బ్యాంకింగు విషయం గమనిద్దాము. మనదేశంలో బ్యాంకింగ్ విధానాన్ని పెంపుదలచేసి అప్పుల పద్ధతిపై అభివృద్ధిమార్గాలకువుసులుబాటు కలుగచేద్దామని ఆశించాము. ప్రయివేటు బ్యాంకులుకూడా యిట్టి పనిచేయగలవు. కాని అధికంగా ప్రభుత్వపు బ్యాంకులు చేయటము గుర్తించవచ్చు. యింగ్లండు, యూరప్ దేశాలలో ప్రతి పల్లెలోనూ వొక బ్యాంకువుంటుంది. కాని మనం దానికి వేలమైళ్ళదూరంలోవున్నాం. మన లక్ష్యాన్ని చేరుకునేందుకు మన పరిస్థితుల దృష్ట్యా ఆదర్శాన్ని కలుగజేయుటానికే మనం ప్రయత్నించాలి. కాని వూహించినంతా, సిద్ధాంతీకరించినంతా చేయలేము. దేశములో ప్రజాహిత కార్యకలాపాలు సాగిస్తూ చైతన్యం కలుగచేయడానికి యీ నాటి మన ఆర్థికస్థితిని మెరుగుపరచుకోవటానికి పూనుకోవాలి.

చైనా సవాల్‌ను ఎదుర్కొంటు భారతజాతి పురోగమనం.

కోయనా ఆనకట్ట - ప్రకృతిపై మానవుని విజయానికి నిదర్శనం.

మహారాష్ట్రలో కరార్‌కు సమీపాన దేశముఖావాడివద్ద పాములూ, తేళ్ళవంటి విషజంతువులు దిరుగుతూ కొద్ది సంవత్సరాల క్రితంవరకూ కీకారణ్యంగావున్న ప్రాంతంలో యిప్పుడు కోయనా, పోఫాలి పట్టణాలు వెలిసి, వేలాది ప్రజలతో భాసిల్లుతున్నాయి.



అనేక సంవత్సరాల పరిశీలన, భారత, విదేశ ఇంజనీర్ల అనుభవం, యీ పథకానికి విదేశమారక ద్రవ్యం సమకూర్చేందుకు ప్రపంచ బ్యాంకు చేసిన సహాయం — యివి కోయనా జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు సాఫల్యానికి దోహదం చేశాయి.

ప్రకృతిపై విజయం.

వర్షాధారమైన కోయినా నది తూర్పువైపుకు ప్రవహించకుండా, మైసూరులో శరావతివలె పశ్చిమానికి ప్రవహించివుంటే, అది అపారమైన జలవిద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ఉపకరించి వుండేది.

ప్రకృతి యిందుకు తోడ్పడకపోయినా, మానవుడు యీ నదీప్రవాహాన్ని మళ్ళించ గలిగాడు. మహారాష్ట్రంకు ఎంతో అవసరమైన విద్యుచ్ఛక్తి సప్లయి యిప్పుడు మరో ౨౩౦ వేల కిలోవాట్లు హెచ్చుతుంది. నదీప్రవాహం యధాతథంగా వుంటే ౪౦ వేల కిలోవాట్లకు మించిన విద్యుత్తును ఉత్పత్తిచేయ సాధ్యపడేదికాదు.



సర్వేలూ, భూగర్భం పరిశీలనలూ, ఆర్థికాంశాల పరిశీలనలూ విస్తృతంగా జరిగిన అనంతరం యీ ప్రాజెక్టును దేశముఖ్‌వాడి వద్ద నిర్మించాలని నిర్ణయం జరిగింది. జర్మనీలో ఆనకట్టల నిర్మాణాన్ని పరిశీలించి యీ ఆనకట్ట నిర్మాణానికి 'డబల్ కాంక్రీటు' ను వాడాలని నిర్ణయించారు. భారతదేశంలో ఆనకట్ట నిర్మాణంలో యీ తరహా కాంక్రీటును వాడడం యిదే ప్రథమం.

భూగర్భంలో విద్యుత్కేంద్రం.

పోఫాలీవద్ద భూగర్భంలో విద్యుత్కేంద్రాన్ని నిర్మించడం యీ ప్రాజెక్టును గురించిన మరో విశేషం. సాంకేతిక, ఆర్థిక కారణాలవల్ల యీ నిర్ణయం జరిగింది. రక్షణావసరాల దృష్ట్యా కూడా యీ నిర్ణయం ఎంతో సముచితమైనది. ౧౯౫౬ లో యీ ప్రాజెక్టు పని ప్రారంభించారు. మొదటి దశలో ఒక్కొక్కటి ౬౦ వేల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల నాలుగు యూనిట్లను నెలకొల్పతలపెట్టారు. వాటిలో రెండు యూనిట్లలో మొదటి దశ పని పూర్తయింది. అవి ౧౨౦ వేల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. మూడవ యూనిట్‌లో ప్రయోగాత్మకంగా పని ప్రారంభమయింది. నాల్గవ యూనిట్, మొదట్లో అనుకున్న దానికంటేముందుగానే ఉత్పత్తి ప్రారంభిస్తుంది.



కొయినా ప్రాజెక్టును మూడు దశలలో పూర్తి చేయాలని తలపెట్టారు. మొదటి దశ పూర్తవగానే ౨౪౦ వేల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. రెండవ దశ పూర్తి అయిన తరువాత విద్యుదుత్పత్తికి ౫౪౦ వేల కిలోవాట్లకు పెరుగుతుంది. మూడో దశ పూర్తి అయితే [illegible] లభిస్తుంది.

ఈ ఆనకట్టకు వెనుకనైపున నిర్మిస్తున్న శివాజీసాగర్ ౯౦ వందల కోట్ల ఘనపు టడుగుల నీరు నిలవ చేస్తుంది.



కొయినా ప్రాజెక్టు విద్యుత్తును ఉత్పత్తి చేయడమేగాక, శివాజీసాగర్ నుంచి ౧౬ వందల ఘనపుటడుగుల నీటిని పంట చేలకు సప్లయి చేస్తుంది. ఇందువల్ల సతారా సాంగ్లీ జిల్లాలలో ఒక లక్ష ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుంది.

అధిక ధరలను అదుపులో ఉంచండి

ఉత్పత్తిని అధికం చేయండి

పొదుపు అలవర్చుకోండి !

రవాణా సౌకర్యాల సత్వరాభివృద్ధికి చర్యలు

కేంద్రమంత్రి శ్రీ జగజీవన్ రామ్ వివరణ.

(దేశంలో రవాణా సౌకర్యాలను సత్వరం పెంపొందింపవలసిన ఆవశ్యకతను గురించి నిన్న ఇక్కడ జరిగిన రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో ప్రారంభోపన్యాసం ఇస్తూ కేంద్ర రవాణా, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగజీవన్ రామ్ నొక్కి వక్కాణించారు.)

ఒకవైపు మనం పారిశ్రామిక, వ్యవసాయ, సాంఘిక సేవా రంగాలలో సత్వరాభివృద్ధిని కొనసాగించుకుంటూ, మరొకవైపు ఎట్టి దురాక్రమణ సంభవించినా దానినుండి దేశాన్ని పరిరక్షించుకోడానికి భారీఎత్తున సైనిక బలాన్ని నిర్మించడానికి తీవ్రంగా కృషిచేస్తున్నామని శ్రీ జగజీవన్ రామ్ తెలియజేశారు.

"రక్షణ సన్నాహాల సమీకరణ అనేది అత్యంత ప్రధానమైనది. మానవశక్తిని సమీకరించడం, వస్తు సంపదను సమీకరించడం అనేవి చాలా ప్రధానమైనవి. కనుకనే దేశంలో రవాణా శక్తిని సత్వరం పెంపొందించడం ఎంతైనా అవసరమని భావించి ఆ ప్రకారం చేయడము జరుగుతున్నది" - అని వివరించారు శ్రీ జగజీవన్ రామ్.

దీర్ఘకాలిక రవాణా ప్రణాళికలపై ఆత్యయిక పరిస్థితి ఎట్టి ప్రభావాన్ని కలిగిస్తుందో ఇప్పుడప్పుడే చెప్పజాలమని, అలా చెపితే అది తొందరపాటే కాగలదని ఆయన అన్నారు. ఆత్యయిక పరిస్థితికి పూర్వం వివిధ రవాణా సౌకర్యాలను క్రమబద్ధం చేయడం సమన్వయపరచడం – మున్నగు విషయాలపై ఎక్కువ శ్రద్ధ వహించడం జరిగిందనీ, అయితే ఈ వైఖరి నేటి అత్యవసర పరిస్థితిలాంటి సమయంలో, దేశంలోని అన్ని ప్రాంతాలకు సరిపడేదిగా, యోగ్యమైనదిగా ఉండకపోవచ్చునని కేంద్రమంత్రి వివరించారు.

దేశంలో జలరవాణా సౌకర్యాల అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ జగజీవన్ రామ్, "గంగానది ఉపనదులపై కూడా పెద్ద పెద్ద స్టీమర్ల రాకపోకలు సాగించిన రోజులు నాకు జ్ఞాపకం ఉన్నాయి. అయితే ఇప్పుడు గంగానదిపై కూడా స్టీమర్ల రాకపోకలు కొనసాగించడం యోగ్యంగా కనుపించడం. మరి ఇలాంటి సులభమైన రవాణా సౌకర్యాల పాటవాన్ని మనం ఎందుకు కోల్పోతున్నామో నాకు సందేహంగా ఉంది. ఇలాంటి సౌకర్యాలు అమెరికా, తదితర యూరపు రాజధాని నగరాలలో కూడా కొనసాగుతున్నాయి. కనుక అన్ని పరిస్థితులలోను పాతపద్ధతులస్థానే క్రొత్త పద్ధతులు తప్పనిసరిగా రావాలనడం నేను అంగీకరించజాలను.

మన జలరవాణా సౌకర్యాలు — ముఖ్యంగా కోలెడంత తక్కువ వ్యయంతో తిరిగి అట్టి సదుపాయాలు నెలకొల్పడానికి వీలున్న ప్రాంతాలలో, సన్నగిలి పోవడానికి అవకాశం ఇవ్వడం మన సంకుచిత దృక్పథంమాత్రమే కాగలదు.”— అని పేర్కొన్నారు.

తక్షణ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి కూడా ఆయన తెలియజేశారు. రక్షణ అవసరాలకై మనుష్యలను, వస్తువులను తీసుకుపోయే శకటాలపై కేంద్రప్రభుత్వం అన్ని నిర్బంధాలను తొలగించిందని, అట్టి శకటాలు స్వేచ్ఛగా ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించిందని అన్నారు. ఉత్తరబెంగాల్ అస్సాంలకు అత్యవసర సరఫరాలు అందజేసే నిమిత్తం సిల్‌గురి, గౌహతి ప్రధాన కార్యస్థానాలుగా ప్రభుత్వం శకట రవాణా సంస్థను నెలకొల్పిందనికూడా చెప్పారు. రవాణా సౌకర్యాలను తీవ్రతరంచేయడానికి ఇంకా ఏమైనా చర్యలు తీసుకోవలసి ఉన్నదేమో ఆవిషయం మండలి పరిశీలించాలని కోరారు.

రవాణా సౌకర్యాల అభివృద్ధి విషయమై ఒక సమగ్రమైన, సమన్వయంతో కూడిన వైఖరిని అవలంబించవలసి ఉన్నదని ఆయన నొక్కివక్కాణించారు.

ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటుచేసిం [illegible] రంగంలో సహకార సంస్థల [illegible] [illegible] విషయమై తీసుకోదగు చర్యలను సిఫార్సుచేసే నిమిత్తం ఒక కమిటీని. మోటారు శకటాల చట్టంలోని నిబంధనలు పరిశీలించి, ప్రమాదాల సందర్భంలో మూడవ పార్టీకి నష్టపరిహారాదులుచెల్లించేటప్పుడు సత్వర చర్యలు గైకొనడానికి ఒకకమిటీని ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు.

వాణిజ్య శకటాల మొత్తంశక్తి, వాటి వినియోగం, వాటికింద పనిచేసే సిబ్బంది మున్నగు సమాచార సేకరించే నిమిత్తం లెక్కలు తయారు చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించిందనీ, మొదటిసారిగా లెక్కల తయారీ త్వరలో ప్రారంభంకాగలదనీ, దానితో 1962 డిసెంబరు 31 సంవత్సరాంతం వివరాలు ఉండగలవని శ్రీ జగజీవన్‌రామ్ తెలియజేశారు. ♦♦♦

Cars & Trucks

TO

Buy or Sell

NO NEED

GOING ROUND

.... and ROUND ....

.... and ROUND.

CONTACT:

N. Vasudeva Rao

PHONE No. 1144.

MUSEUM ROAD.

షెడ్యూలు - 2

క్లాజు - 5 (1)

కమ్మర్షియల్ మోటారు బండ్లను కొనుటకు అర్జీ ఫారము.

డీలరు పేరు: ... ... అడ్రసు ... ...

అయ్యా !

మేము యీ దిగువ వుదహరించిన కమ్మర్షియల్ మోటారుబండిని కొనదలచినాము. కనుక మీరు మాకు కావలసిన సదరు మోటారుబండికి ఆర్డరును రిజిష్టరు చేసుకొని ఆ రిజిష్టరు నెం॥తో పాటు మేము చెల్లించవలసిన మొత్తము సొమ్మును తెలియజేయగోరుచున్నాము. ఇందుతో మీకు బ్యాంకు గ్యారంటీని జతపరచి పంపుచున్నాము (బ్యాంకుపేరు వ్రాయవలెను.)

1. అర్జీదారు పేరు ... ... అడ్రసు ... ...

అర్జీదారు వ్యాపార ప్రదేశము, నివాస స్థలము.

అర్జీదారు ఇన్కమ్‌టాక్సు కట్టుచున్నాడా?

మోటారుబండి యెందుకు కావాలి?

మోటారుబండిని పబ్లిక్ క్యారియరు క్రింద వాడదలచితే తాను యే అధారిటీనుంచి పర్మిట్లు పొందినదీ వివరములు తెలుపవలెను పర్మిట్లు పొందనిచో యే రూటుపై నడుపుటకు అర్జీ యెప్పుడు ఎవరికి దాఖలు చేసినదీ తెలుపవలెను.

లోగడ వాడబడే బండిని మార్చుటకు క్రొత్త ఛాసెస్ పొందదలచినచో ఆ బండి యొక్క మేక్, ఇంజను నెంబరు, ఛాసెస్ నెంబరు మోడలు. రిజిష్ట్రేషను నెంబరు, పర్మిటు నెంబరు తెలియపరచవలెను.

అర్జీదారుడు ఈ అర్జీ దాఖలు చేయునాటికి రెండు సంవత్సరముల వెనుక కాలములో క్రొత్త కమ్మర్షియల్ మోటార్లను పొందివున్నట్లయితే ఆయా బండ్ల రిజిష్టరు నెంబరు, రిజిష్ట్రేషను తారీఖు, మేక్, మోయదగిన కెపాసిటీ తెలుపవలెను. అట్లే -

గత రెండు సంవత్సరాలలో అమ్మినటువంటి మోటారుబండ్ల రిజిష్ట్రేషను నెంబరు, మేక్, కెపాసిటి, ఎప్పుడు కొన్నది ఎప్పుడు అమ్మినది, ఎవరికి అమ్మినది తెలుపవలెను.

అర్జీదారు లోగడ యెవరివద్దనయిన కమర్షియల్ చాసెసు పొందుటకు అప్లికేషను పెట్టి వున్నచో వివరములు తెలుపవలెను. తన రిజిష్టరు నెం. బ్యాంకు గ్యారెంటీ డేటు తెలుపవలెను. అదే విధంగా యే తరగతికి చెందిన యేరకమయిన మోటారు బండి కొనదలచినది తెలుపవలెను. బండి కొనుగోలునకు కావలసిన సొమ్ము యేవిధముగా సర్దుబాటు చేయవలసినది తెలుపవలెను. హైరు పర్చేజి చేయదలచినచో యే కంపెనీతో చేసుకొనదలచినదీ కూడ తెలుపవలెను. అప్పు తీసుకొనదలచినచో యెవరి వద్ద అప్పు తీసుకొనదలచినదీ అందు నిమిత్తమై కొనబోవు బండిని తాకట్టు పెట్టదలచినదీ లేనిదీ వివరములు తెలుపవలెను.

పై విషయములు అర్జీదారుడయిన నేను పూర్తిగా పరిశీలించి నిజమైనవిగా యుండునట్లు నా నమ్మకముగా యదార్థములని ధృవపరచుచున్నాను.

తేది ... ... అర్జీదారు.

నోటు:- పైన పొందుపరచిన రెండవ షెడ్యూలు దాఖలా అప్లికేషనులో ది 1-5-63 నుండి హిందూదేశమందు కమ్మర్షియలు మోటారు బండ్లు కొనదలచినవారు ది కమర్షియల్ వెహికల్సు (డిస్ట్రిబ్యూషన్ అండ్ సేల్) కంట్రోలు ఆర్డరు 1963 ప్రకారము వెహికలు కంట్రోలరుగారికి యే రాష్ట్రమునకారాష్ట్రము వారు అర్జీలు దాఖలు చేసి కోటా ప్రకారము ఎలాట్మెంటు పొందవచ్చును. ***

రవాణామంత్రి సమాధానము

ఈ మధ్య గుంటూరులో రవాణామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిగారికి లారీ యజమానుల తరఫున సమర్పింపబడిన సన్మానపత్రానికి సమాధానంగా యిలా అన్నారు:

"లారీ సమస్యలన్నీ చాలావరకు తీరినట్లేనని భావించవచ్చు ఇంకేమయినా మిగిలినవివుంటే సంప్రదింపులద్వారా పరిష్కారానికి ప్రభుత్వం యెప్పుడూ సిద్ధమే. లారీలన్నీ అంతర్దేశీయంగా రవాణా చేయాలనే నా వుద్దేశ్యం; కాని ఈ సాధనకు అన్ని రాష్ట్రాల అంగీకారం అవసరం. ఇటీవలజరిగిన రోడ్ రవాణా అభివృద్ధిసంఘ సమావేశంలో ఈ విషయాన్ని నేను ప్రస్తావించగా ఒరిస్సామంత్రిమాత్రమే ఏకీభవించారు, మదరాసు, మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం చేసుకొన్న అంతర్రాష్ట్రీయ రవాణా ఒప్పందాన్ని మదరాసుప్రభుత్వం అమలుపరచుటలేదు. మన ఆంధ్రరాష్ట్రవాహనాలకు 2000పర్మిట్లుయిచ్చేందుకు మదరాసుప్రభుత్వం ఒప్పుకొని 1400 వరకు యిచ్చి తదుపరి వాటిని నిలిపివేసింది ఈ విషయమై ఆ ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాస్తున్నాము."

ఈ ప్రసంగం చేసిన అనంతరం మంత్రికి కృతజ్ఞత తెలిపి, మరికొన్ని యిబ్బందులను ఆయన దృష్టికి తీసుకొనిరాగా యిలా చెప్పారు-

ఆ యిబ్బందులలో కొన్ని సమంజసమైనవని యిప్పుడు కాకపోయినా ఎప్పుడో ఒకప్పుడు లారీరవాణాకూడా జాతీయం చేయబడగలదని, దానికి అందరూ సంసిద్ధం కావాలని చెప్పారు. చెక్కింగుస్టాఫ్ చాలినంత లేనందున దానిచే కార్పొరేషను నిర్వహణ కొంత అసంతృప్తికరంగా వున్నది.నిజాయితీగా లారీయజమానులు వున్నంతకాలం పోలీసులకు భయపడాల్సిన అవసరంలేదు. అలా ఎవరైనా అధికార దుర్వినియోగం జరిపిన యెడల తగిన చర్యతీసుకొంటాము."

గమనిక

గత సంవత్సరమునుండి సుమారు జూను మాసమునుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు వారివారి ట్రాన్సుపోర్టు శాఖలలోను, తత్సంబంధమైన ఆఫీసులలోను, "రవాణాసమాచార్" మాసపత్రికను సాలుచందా రు 3/- లు చెల్లించి పత్రిక కొనునట్లు ఆదేశించినారు. యిందులకు పత్రిక తరఫున మాకృతజ్ఞత తెలుపుచున్నాము. సదరు ఆర్డరును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ లో ఒక్క వరంగల్ రీజనల్ ట్రాన్సుపోర్టుఆఫీసు వారుతప్ప మిగిలినవారందరు చందాలుచెల్లించి యున్నారు. ఈ సంవత్సరం యథాప్రకారంగా అన్ని రీజినల్ ట్రాన్సుపోర్టు ఆఫీసులతోపాటు వరంగల్లు రీజనలు ట్రాన్సుపోర్టు ఆఫీసువారు కూడా రు3/-చందాచెల్లించి మమ్ములనుప్రోత్సహించెదరని నమ్ముచున్నాము. పరిశ్రమదారులకు, పనివారికి, ప్రభుత్వానికిమధ్య సమాచార సేకరణకు, విషయ విపులీకరణకు సక్రమంగా తనపాత్ర నిర్వహింపగలదని రవాణాసమాచార్ పత్రిక తరఫున హామీయిచ్చుచున్నాము. అత్యవసర పరిస్థితులలోను, శాంతి సమయంలోను, పరిశ్రమాభివృద్ధికే యెట్టి కష్టాన్నయినా లెక్కచేయక పాటుపడగలమని హామీయిస్తున్నాము. ప్రభుత్వంతోపాటు ప్రజాసంస్థలు, పరిశ్రమదారులు మాకు చేదోడుగా నిలబడి మమ్ముల ఉత్సాహపరచి మా కృషిని ద్విగుణీకృతము చేయగోరుచున్నాము.

—ఎడిటర్.

దేశ పురోభివృద్ధికి - రక్షణకు రోడ్లు రోడ్లు రవాణా ప్రాతినిధ్యము.

మూడవ పంచవర్ష ప్రణాళికావసరాలను బట్టి మొత్తం 12600 మిలియను టన్ను మైళ్ళ రవాణా సాగవలసియున్నది. అందులో రైల్వేల వల్ల 9300 మిలియను టన్ను మైళ్ళు పూర్తి అయినది. మిగిలిన 3300 మిలియను టన్నుల మైళ్ళు యితరరకముల రవాణావల్ల ముఖ్యంగా రోడ్డు రవాణావల్ల సాధింపవచ్చునని అంచనా. ఈనాడు చైనావారి యుద్ధప్రమేయంవలన ఏర్పడిన పరిస్థితుల రద్దీలో ప్రణాళికా లెక్కలకు మించి రవాణాసదుపాయ సాధన అవుసరమైనది. ముఖ్యంగా యీ అత్యవసర కార్యకలాపములందు రోడ్డురవాణా పాత్ర అతి ముఖ్యమైనది. మనకీనాడున్న 15000 మైళ్ళ జాతీయరహదారులలోను 400 మైళ్ళు వదలివేయబడిన అతుకుల దూరమని చెప్పవచ్చును. 1000 మైళ్ళు ఒక్క బండి నడచు రోడ్లుగాను 11,300 మైళ్ళు తారువేసిన బండి రోడ్లుగాను, 2300 మైళ్ళు రెండు బండ్లు పోవటానికి వీలుగా సిమ్మెంటుతోగాని తారుతోగాని తయారయిన రోడ్లుగా రెండవ ప్రణాళిక ఆసాంతానికి తేల్చబడినది. ఆనాటికి 80 పెద్ద బ్రిడ్జీలు యింకా అనేకం అధిక బరువుల చేరవేతకు తట్టుకోలేని బలహీనపు బ్రిడ్జీలు బాగునిమిత్తం వదలివేయబడినవి. ఈ విధంగావున్న రోడ్లస్థితి యీనాటి అత్యవసర రవాణా కార్యక్రమపు రద్దీకి నిలబడలేవనియే చెప్పాలి. యుద్ధ కార్యక్రమాల్ల, త్వమై ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో 400 మైళ్ళు రోడ్డునిర్మాణం వెంటనే జరిగితీరాలి. సరుకు చేరవేయువలసిన ప్రాంతాలకు రహదారి ఒక మార్గంగా వుండేచాలదు. రెండు మార్గాలలో రోడ్డునిర్మాణం జరుపటంవలన ముఖ్యంగా యుద్ధకాలంలో ఒకమార్గం విరోధింపబడిన రెండవ రహదారిఉపయుక్తముకాగలదు ప్రతిపట్టణము, మిలిటరీ క్యాంపు, విమాన రవాణా సదుపాయ స్థానము, రైల్వేస్టేషను ముఖ్యంగా రోడ్లవల్ల కలుపబడియున్నచో యుద్ధమును తట్టుకొనుటకు సరఫరా సాఫీగా అధికబరువులు చేరవేయబడుటకు వీలుగా జాతీయరహదారుల స్థాయిలో సాగవలెను. అదేవిధంగా క్రొత్తరోడ్లతోపాటు పాతరోడ్ల ప్రమాణాన్ని పెంచి బ్రిడ్జీలు, కల్వర్టులు బాగుచేసి మిలిటరీ సరఫరా ఒత్తిడి తట్టుకొనేందుకు సిద్ధంచేయాలి. 1961-81 సం॥ రాలకు ఛీఫ్ యింజనీర్లు తయారుచేసిన ప్లాను ప్రకారం 3 వ పంచవర్ష ప్రణాళికలో రోడ్ల అభివృద్ధికి కేటాయింపబడిన 389 కోట్లు చాలవు. అదనంగా 160 కోట్లనైనా వెచ్చించితేగాని యీనాటి అత్యవసర పరిస్థితిని తట్టుకోలేము.

త్వరితగతిని రోడ్ల నిర్మాణం సాగాలంటే మన దేశంలో తయారైన రోడ్లనిర్మాణ కార్యక్రమానికి ఉపయోగింపబడే యంత్రాలుచాలా ఆలస్యంగా సమకూరును గనుక యితరదేశముల నుండియైనా ఆధునిక యంత్రపరికరముల దిగుమతి త్వరితగతిని పొంది అత్యవసర పరిస్థితులలో సౌష్ఠవమయిన రోడ్ల నిర్మాణము చేయవలెను. దీనికి కావలసిన విదేశీయ మారక ద్రవ్యము సంపాదించి అవసర పరిస్థితులను సరిచేసుకోవలెను. ఇంతేకాక శాంతికాలంలో పురోభివృద్ధి సాధించాలని, అప్పుడు మన రోడ్లపై సాఫీ సరఫరాకు కావలసిన మోటారుబండ్ల నిర్మాణము అందుకు కావలసిన సామాన్ల తయారీకి పథకములు వేసికొనినాము. ఈ నాటి అత్యవసర పరిస్థితి తట్టుకొనేందుకు యితరదేశములనుండి సామాన్లు దిగుమతియైనా చేసుకొని మోటారు బండ్లను మనదేశంలో త్వరితగతిని ఎసెంబుల్ చేసే పథకాన్ని అమలుపరుచవలసిన అవసరమెంతేని వున్నది. ♦♦♦



బ్రహ్మపట్నం రేవు అభివృద్ధికి శ్రద్ధవహింప వలసినదిగా కోనసీమ డెవలప్‌మెంటు బోర్డు మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్‌కు విజ్ఞాపన చేశారు.

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నిజాంసాగర్‌కు ఒక డీలక్సుబస్సును ప్రవేశపెట్టింది. అంతేగాక హైదరాబాదు నుండి ఒంగోలునకు రు13/- టిక్కెట్టుపై రాత్రి పూట ఒకబస్సునడిపే అవకాశాన్ని కలిగించింది.

♦ ♦ ♦

రాష్ట్రంలో వున్న పోస్టుఆఫీసులు తమతమ కార్యాలను సక్రమంగా నిర్వహించేందుకు తగిన సలహాలు యిచ్చే ఏర్పాటుపై జిల్లాకలెక్టర్లు యం.ఎల్. ఏ.లతో సలహాసంఘాలుఏర్పడ్డాయి.

♦ ♦ ♦

మద్రాసు రైలుపెట్టెల ఫ్యాక్టరీలో 1934 నాటికి ప్రప్రథమంగా మీటర్‌గేజ్ పెట్టెలు తయారుకాగలవని కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ రామస్వామి తెలియజేశారు.

♦ ♦ ♦

1965 నాటికి విజయవాడలో ఆటోమ్యాటిక్ టెలిఫోన్ ఎక్సుఛేంజి పనిజేయగలదని శ్రీ బి. యస్. మూర్తి ఛేంబర్ ఆఫ్ కామర్సు వారు యిచ్చిన గౌరవార్థ సన్మానసందర్భాన తెలియజేశారు.

♦ ♦ ♦

వీరవాసరం రైల్వేప్యాసింజర్ల సంఘకార్యదర్శి శ్రీ మద్దాల రాజారావు ప్రజాసంస్థలను వాణిజ్య సంఘాలను ప్రయాణీకులసంఘాలను సంబోధిస్తూ రైలువేళలమార్పునకు చేయవలసిన సూచనలు 20 జూను లోగా చేరాలని పూర్తి వివరాలు తనవద్ద పొందవచ్చునని తెలిపారు.

♦ ♦ ♦

సైన్యంకోసం చిన్నరకం కెనెడియను ఓటరు విమానం నమూనాలో రవాణా విమానాలు బెంగుళూరు హిందుస్తాను ఎయిర్ క్రాఫ్టు కంపెనీవారు నిర్మిస్తున్నారు. ? స్త్రీచర్యలకు సరఫరాలకు వాడబడుతాయి.

♦ ♦ ♦

కృష్ణాజిల్లానుండి బియ్యం ఎగుమతికి యివ్వబడే రైలువాగన్ల సప్లయి చాలవరకు తగ్గించ దానివలన సరఫరా కుంటువడి వ్యాపారస్తులు, రైతులు దెబ్బతింటున్నారని వార్త.

♦ ♦ ♦

రోడ్ల వ్యవహారాల మండలి ద్వితీయ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ జగ జీవనరామ్ ప్రణాళికా సంఘంవారు గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికై చూపుతున్న పటిశీలన ఉత్సాహాన్ని ప్రశంసించారు. నాగ్‌పూర్ ప్లానుననుసరించి పంచాయితీలు జిల్లా పరిషత్తుల తోడ్పాటుతో అభివృద్ధి సాగటం మంచిదన్నారు.

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ చిన్న రేవుల అభివృద్ధి మండలి బందరు రేవును సీజనల్ రేవు కాదని నిర్ణయించింది.

♦ ♦ ♦


1
2
3
4
5
6
7
8
9
10



Edited, Printed and Published by J. Bhaskara Rao, Ravaana Samaachar, Congress Office Road, Vijayawada-2 and Printed at Graama Swarajya Press, Vijayawada-2
Wrapper Printed at Sri Sarada Press, Vijayawada-2.